సంకెళ్లు తెగిన సవ్వడి.. నర్గీస్ మహమ్మది..

.. శక్తి

సంకెళ్లు తెగిన సవ్వడి

సవాల్ చేసి చుట్టుముట్టడి

స్వేచ్ఛ కోరి సాగిన పాట.. నర్గీస్ మహమ్మది..

ప్రపంచమే సెల్యూట్ చేసే.. నర్గీస్ మహమ్మది..

ఇరాన్ షాను తరిమికొట్టిన విప్లవంలో ముసుగులు వేసామా ఆనాడు లేని ఆంక్షలు కొత్తగా ఎందుకు పెడుతున్నారంటు నిలదీసి నిగ్గదీసిన షీరిన్ ఎబాడి అడుగులో అడుగేసి క్యాంపస్ లో సంఘాలే పెట్టి

సీక్రెట్ గా సోపతులే చేసి

గోడలపై పత్రికలే రాసి

విద్యార్థి ఉద్యమాలకే ఉద్వేగం ఇచ్చావు

"సంకెళ్లు తెగిన సవ్వడి"

కలం పట్టి జర్నలిస్టుపై మరణశిక్ష రద్దు కోరినావు

స్త్రీల అణిచే శాసనాలను ధిక్కరించి ఎదురు నిలిచినావు

ఏళ్ళకేళ్ళు జైల్లో పెట్టిన జబ్బు చేసిన లెక్క చేయలేదు

సాగదు మీ హుకుమే అంటు

చెల్లదు మీ జులుమే అంటు

నడవదు మీ రాజ్యం అంటు

కొరడాల కొరత వేసినా శాంతిని కోరావు

"సంకెళ్లు తెగిన సవ్వడి"

ఫుట్బాలు మ్యాచ్ చూస్తు సహార్ అరిచిన అరుపే ఆజాదీ

పోలీస్ లాకప్పు లోన మహసా అమీని పిలుపే ఆజాదీ

టెహరాను వీధుల్లోన లక్షల ప్రజల జెండా ఆజాదీ

మా బాడీ మా ఇష్టమంటు

మా జుట్టు కోసి ఇస్తమంటు

మీ బోడి పెత్తన మేందంటు

హిజాబ్ నే విసిరి కొట్టిన చెల్లెళ్లతో కలిసావు

"సంకెళ్లు తెగిన సవ్వడి"

(ఇరాన్ పౌర హక్కుల ఉద్యమనేత నర్గీస్ మహమ్మదికి నోబుల్ శాంతి పురస్కారం ప్రకటించారు. ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని ఎన్నో సంవత్సరాలు జైలు జీవితం గడుపుతూ కుటుంబ జీవితాన్ని త్యాగం చేసిన నర్గీస్ మహమ్మదికి కానుకగా ఈ పాట.) 08/10/2023